# Government City College (Autonomous)
## Hyderabad-500002

**(Affiliated to Osmania University)**
**Accredited with B++ Grade by NAAC**
https://gdcts.cgg.gov.in/charminar.edu

## Department of Telugu

**'Telugu Literature-Environmental Consciousness'**
**2-Day International Conference**

| | |
|---|---|
| Department | **Telugu** |
| Date | **9th & 10th March 2023** |
| Guests & Resource persons | **Arvind** Kumar IAS, **Smt.** Vani Prasad IAS, Dr. Mamidi Harikrishna, **Gorati** Venkanna, Prof.Budati Venkateswarlu, Prof. Kolkaluri Ashajyoti, Prof. Surya Dhananjay, Prof. Darla Venkateswara Rao, Dr. Rentala Jayadeva, Mrs. Gauri Kripanandan etc |
| Summary | Multiple species are affected by changes in ecosystems. Mankind, the last species to come on to earth, is not leaving any attempt to subjugate nature and the environment. Better ecosystems are interconnected with forest/water/soil/air conservation. Exploitation of natural resources and neglecting the responsibility of environmental conservation endangers the survival of living species. The greed, ignorance and lack of vision of generations are making life miserable for future.<br>Poetry is the image of man and nature. There is a historical need for universal literature to examine environmental well-being and convey a corresponding message. Wordsworth says that poetry is the feeling of man and nature. Telugu literature inspiringly promises the healthy relationship that is inevitable between man and nature.<br>Basic concepts about the environment can be found in ancient Sanskrit and Buddhist literature. Many poets and writers who penned Telugu Puranas, Kavyas and various forms of modern Telugu literature have written with environmental consciousness. Long poems emerged in contemporary literature with environmental consciousness especially. Environmentalism is very evident in Vaggeyakara literature. Research is being done in some universities in this direction. More extensive work is needed in this area. With this noble determination, the Department of Telugu has organized an International Conference on 'Telugu Literature-Environmental Consciousness' on 9th & 10th March 2023. EPTRI (Environment Protection Training Research Institute), Hyderabad has extended the financial support to the conference. Eminent academics, environmentalists, poets and writers from universities in and abroad India have presented papers in technical conferences.<br>**Arvind** Kumar IAS, Telangana State Special Chief Secretary said that environmental awareness is essential for everyone for the sustainable living of the future generations, and people should shape their lifestyles by protecting the environment and preserving biodiversity. Arvind Kumar, who participated as the Chief Guest in the 2-Day international conference on 'Telugu |

| | |
|---|---|
| | Literature-Environmental Consciousness' said that it is not important how many assets we accumulate for our children, what matters is whether we provide a livable environment for them to lead a healthy life. He said that the visionary idea of Haritaharam-Massive Plantation of the Honorable Chief Minister in 2015 to increase the green cover by 33% has resulted in the highest green cover in the state and has set an example for the rest of the states in the country. It is remarkable that people have participated in the plantation programme in the dire situation of Covid-19 pandemic. He said that Hyderabad, which is growing as a cosmopolitan city, has been recognized as an outstanding city by the Food and Agriculture Organization (FAO) of the United Nations<br>**Smt.** Vani Prasad, Director General of EPTRI, who participated as guest of honor, said that the dept of Telugu is organizing a conference on the most need of the hour topic and reminded Gandhi's words that nature is only for meeting the needs of man, not greed. She said that even four more planets are not enough for man's greed and prodigality. She reminded that the central government has brought the slogan 'Life style for the environment' to create awareness about environmental protection, biodiversity conservation, sustainable living etc. She said that EPTRI conducts field-level surveys on environmental disasters, submit reports on prompt action to be taken, and conduct training programs for students and faculty.<br>Dr. Mamidi Harikrishna, Director, Dept of Language & Culture, Telangana, special invitee to the conference, analyzed the literature of world ecology. Environmentalist Dusharla Satyanarayana, who participated as the guest of honour, said that a tree is like a mother to the world. Renowned environmentalist Dr. Nagasuri Venugopal delivered the keynote address. Dr. Aijaz Sultana, Vice Principal presided over the meeting. Renowned poets Suddala Ashok Teja, Gorati Venkanna, Jayaraju, Ambati Venkanna, senior acdemicians from various universities across India Budati Venkateswarlu, Kolkaluri Ashajyoti, Surya Dhananjay, Sagi Kamalakara Sharma, Dr. Lakshman Chakravarty, Dr. Sitaram, Dr. S. Raghu, Dr. Matta Sampath Kumar Reddy, Doraveti, Kasturi Muralikrishna, Pratap Kumar and others presented papers on environmental awareness in literature in the technical session on the first day.<br>**Gorati** Venkanna, Famous poet and Kendra Sahitya Akademi awardee said that consciousness of nature conservation has grown in India since the Buddhist period and it was Buddha who taught the universe environmental consciousness. Venkanna, garced the occasion as the chief guest on the 2$^{nd}$ day in the two-day international conference on 'Telugu Literature-Environment Consciousness' organized by the Department of Telugu. He said that the vision of biodiversity and the democratic spirit of giving equal respect to human beings as well as all living beings can be found in Buddhist literature. Gorati Venkanna praised that this conference reflects that spirit. He said that there is a need to examine Telugu literature from this perspective. He said that great literature cannot be created only by study of theory, best literature |

| | |
|---|---|
| | is created from experiences and influence of surrounding environment. He said that his poetry emerged from an inexhaustible relationship with his village, his people and nature, and natural scenes like Vagu, Vanka, Chenu, Chelaka, Pitta, Chettu, Putta, Nalla Thumma gave him inspiration. He said that the people, who are associated with the rural life, say the names of hundreds of quails, cows, trees, and it is the rural people who protect the bio-diversity. He said that the conference has highlighted the need for a wider discussion about environmental awareness in literature. Venkanna's lecture, quoting poems from the books of Ala Sendravanka and Vallanki Talam and singing his songs, left the audience spellbound.<br>Prof. Kasim, chaired the session said that a destructive environment was created by the capitalist society, man's greed is a threat to the environment and the future generations of students should take a close look at it. He called for wide dissemination of the importance of environmental protection. Eminent environmentalist and poet said that natural nature is extinct in the universe, we are mistaking unreality as reality and there is a need to remove these illusions. In the technical session chaired by Prof. Darla Venkateswara Rao, Dr. Rentala Jayadeva, Mrs. Gauri Kripanandan, Dr. V. Shankar, Dr. Boorla Venkateswarlu, Dr. Burla Chandra Shekhar, Dr. Nandigama Nirmala, Dr.N.Mridula, Dr.Weldandi Sridhar, Dr.Attem Dattaiah, Viplav Kumar and others presented papers on various topics.<br>Dr.Viplav Dutt Shukla, Vice Principal of the college, Dr.Yadaiah and Dr.Ratna Prabhakar, senior faculty participated in the valedictory session., Dr.J.Neeraja and Dr.Koyi Koteswara Rao have coordinated the two day conference. Avadhanam Sujatha, Dr.N.Anatha Lakshmi, B.Catherina, Sujatha Azmira, Dr.P.Kamala Sudharani have coordinated the technical sessions.<br>All the 3 years students pursuing under graduation with Telugu as Second Language have participated in phased manner in the technical sessions. As a part of the Department’s Best Practice, after every technical session, 3 questions were posed to the students and the winners were given cash prizes. |
| Students Participated | 450 Students |

# Government City College (Autonomous)
## Hyderabad-500002
**(Affiliated to Osmania University)**
**Accredited with B++ Grade by NAAC**
https://gdcts.cgg.gov.in/charminar.edu

## తెలుగు సాహిత్యం–పర్యావరణ చైతన్యం

**రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు**

**9–10 మార్చి 2023**

పర్యావరణ వ్యవస్థలలో మార్పులతో బహుళ జాతులు ప్రభావితమవుతాయి. భూమిపైకి చివరిగా వచ్చిన మానవజాతి, ప్రకృతిని, పర్యావరణాన్ని తన అధీనంలోకి తీసుకునే ప్రయత్నం. వన/జల/ధాత్రీ/వాయుసంరక్షణ తో కూడిన మెరుగైన పర్యావరణ వ్యవస్థలు ఒకదానితో ఒకటి అనుసంధానించబడి ఉన్నాయి. సహజ వనరులను ఆస్వాదిస్తూ, పరిరక్షణ బాధ్యతను విస్మరిస్తే జీవరాశుల మనుగడ ప్రమాదంలో పడుతుంది. నేటి తరాల అత్యాశ, అవగాహనా రాహిత్యం, దార్శనికత లేమి కారణంగా భావి తరాల జీవితం దుర్భర స్థితిలోకి నెట్టబడుతోంది.

Poetry is the image of man and nature. విశ్వశ్రేయోదాయకమైన సాహిత్యంలో పర్యావరణ శ్రేయస్సును పరిశీలించి తదనుగుణమైన సందేశాన్ని చాటిచెప్పవలసిన చారిత్రక అవసరముంది. మనిషికి, ప్రకృతికి సంబంధించిన భావనయే కవిత్వం అంటాడు వర్డ్స్ వర్త్. మనిషికి, ప్రకృతికి మధ్య అనివార్యంగా ఉండవలసిన ఆరోగ్యకరమైన అనుబంధాన్ని తెలుగు సాహిత్యం స్ఫూర్తి దాయకంగా వాగ్దానం చేసింది.

ప్రాచీన, సంస్కృత, బౌద్ధ సాహిత్యాలలో పర్యావరణాన్ని గురించిన మౌలిక భావనలు కనబడతాయి. తెలుగు పురాణాలు, కావ్యాలు, ఆధునిక తెలుగు సాహిత్యంలోని వివిధ ప్రక్రియలలో ఎందరో కవులు, రచయితలు పర్యావరణ స్పృహతో రచనలు చేశారు. సంకాలీన సాహిత్యంలో పర్యావరణ స్పృహతో ప్రత్యేకంగా దీర్ఘ కావ్యాలను వెలువడ్డాయి. వాగ్గేయకార సాహిత్యంలో పర్యావరణ యెరుక చాలా స్పష్టంగా కనబడుతున్నది. ఈ దిశగా కొన్ని విశ్వవిద్యాలయాల్లో పరిశోధనలు జరుగుతున్నాయి. మరింత విస్తృతంగా ఈ విషయంపై కృషి జరుగవలసి ఉంది. ఈ సమున్నత సంకల్పంతో తెలుగు శాఖ 'తెలుగు సాహిత్యం–పర్యావరణ స్పృహ' అంశంపై మార్చి 9 & 10 తేదీలలో అంతర్జాతీయ సదస్సు నిర్వహించింది. ప్రభుత్వ సిటీ కళాశాల–తెలుగు విభాగం ఆధ్వర్యంలో జరిగే ఈ సదస్సుకు EPTRI (Environment Protection Training Research Institute), హైదరాబాద్ వారు సౌజన్యం అందించారు. దేశవిదేశాలలోని విశ్వవిద్యాలయాల నుండి ప్రముఖ విద్యావేత్తలు, పర్యావరణ వేత్తలు, కవులు, రచయితలు సాంకేతిక సదస్సులలో పత్రాలను సమర్పించారు.

BoSలో తీసుకున్న నిర్ణయం మేరకు సదస్సుల వారీగా డిగ్రీ ప్రథమ/ద్వితీయ/తృతీయ సం. విద్యార్థుల హాజరు తప్పని సరి చేసినందున 1235 మంది విద్యార్థులు ఈ సదస్సుకు హాజరయ్యారు.

**సుస్థిర మనుగడ కోసం పర్యావరణ స్పృహ అవసరం**

–సిటీ కాలేజీ అంతర్జాతీయ సదస్సులో అరవింద్ కుమార్ IAS

భావితరాల సుస్థిర మనుగడ కోసం ప్రతిమనిషికీ పర్యావరణ స్పృహ ఎంతో అవసరమని, పర్యావరణ పరిరక్షణ ఎరుకతో, జీవ వైవిధ్యాన్ని సంరక్షిస్తూ మనుషులు తమ జీవన శైలిని తీర్చిదిద్దుకోవాలని అన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ IAS. ప్రభుత్వ సిటీ కళాశాల, తెలుగు విభాగం నిర్వహిస్తున్న 'తెలుగు సాహిత్యం–పర్యావరణ చైతన్యం' రెండు రోజుల అంతర్జాతీయ సదస్సులో గౌరవ అతిథిగా పాల్గొన్న అరవింద్ కుమార్ మాట్లాడుతూ మన పిల్లల కోసం ఎన్ని ఆస్తులు కూడబెట్టాం అన్నది ముఖ్యం కాదు, వారు ఆరోగ్యకరంగా జీవించేందుకు నివాసయోగ్యమైన వాతావరణం కల్పిస్తున్నామా లేదా అన్నది ప్రధానమని, ఈ రకమైన దార్శనిక దృష్టితోనే రాష్ట్రంలో 24% ఉన్న పచ్చదనాన్ని 33% పెంచడానికి గౌరవ ముఖ్యమంత్రి 2015లో తెలంగాణకు హరితహారం అనే కార్యక్రమాన్ని సంకల్పించారని అన్నారు. 230 కోట్ల మొక్కలు నాటాలన్న లక్ష్యాన్ని ఏడేళ్లలోనే సాధించి ఇవ్వాళ దేశంలో మిగిలిన రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందని, కోవిడ్–19 విపత్కర పరిస్థితుల్లో కూడా ప్రజలు హరితహారంలో పాల్గొనటం విశేషమని అన్నారు. 2021 అటవీ సర్వే నివేదిక ప్రకారం గడచిన రెండు సంవత్సరాలలో దేశంలో అటవీ ప్రాంతం, పచ్చదనం పెంపు పెరిగిందని, దీనిలో తెలంగాణ రాష్ట్ర భాగస్వామ్యం గణనీయమని అన్నారు. విశ్వనగరంగా ఎదుగుతున్న హైదరాబాద్ ప్రపంచ దేశాల సరసన నిలబడిన ఏకైక నగరంగా, ఐక్యరాజ్యసమితికి చెందిన ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ (ఎఫ్ఏఓ) నుండి గుర్తింపు పొందిందని అన్నారు.

దేశానికి ముఖ్యమంత్రులను, గవర్నర్లను, అనేక రంగాలలో నిష్ణాతులను అందించిన అత్యంత ప్రతిష్టాత్మకమైన సిటీ కళాశాలకు తొలిసారిగా వస్తున్నానని, డిగ్రీ అడ్మిషన్లలో సిటీ కళాశాల రాష్ట్రంలోనే ప్రథమస్థానంలో ఉండటం గర్వకారణమని, ఇలాంటి అపురూప కట్టడాలను కాపాడుకోవలసిన అవసరం ఉన్నదని అన్నారు. రబీంద్రనాథ్ ఠాగూర్, సర్వేపల్లి రాధాకృష్ణన్, మహమ్మద్ అలీ జిన్నా ప్రసంగించిన అజామ్ హాల్, గొప్ప పుస్తక సంపద కలిగిన విశిష్ట గ్రంథాలయం పురా వారసత్వ వైభవాన్ని సంతరించుకోవటానికి అవసరమైన అన్నీ చర్యలు సత్వరమే చేపడతామని అన్నారు.

**మనిషి విచ్చలవిడితనానికి మరో నాలుగు భూగోళాలైనా చాలవు–వాణీ ప్రసాద్ IAS**

సభలో మరో గౌరవ అతిథిగా పాల్గొన్న పర్యావరణ పరిరక్షణ శిక్షణ, పరిశోధనా సంస్థ డైరెక్టర్ జనరల్ శ్రీమతి వాణీ ప్రసాద్ మాట్లాడుతూ అత్యంత ఆవశ్యకమైన అంశంపై సిటీ కళాశాల తెలుగు విభాగం సదస్సు నిర్వహిస్తున్నదని, ప్రకృతి మనిషి అవసరాలు తీర్చటానికి మాత్రమేనని, అత్యాశ, పేరాశలు కాదని ఏనాడో గాంధీ అన్న మాటలను గుర్తుచేశారు. మనిషి దురాశకు, విచ్చలవిడితనానికి మరో నాలుగు భూగోళాలైనా సరిపోవని అన్నారు. పర్యావరణ పరిరక్షణ, జీవవైవిధ్య సంరక్షణ, సుస్థిర మనుగడ తదితర విషయాలపై అవగాహన కోసం

కేంద్రం ప్రభుత్వం 'పర్యావరణం కోసం జీవన శైలి' అనే నినాదం తీసుకువచ్చిందని అన్నారు. పర్యావరణానికి ఏర్పడుతున్న విపత్తులపై ఇపిటిఆర్ఐ క్షేత్ర స్థాయి సర్వేలు నిర్వహించి, తీసుకోవలసిన సత్వర చర్యల గురించి నివేదికలు సమర్పిస్తుందని, విద్యార్థులకు, అధ్యాపకులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తుందని అన్నారు.

సదస్సులో విశిష్ట అతిథిగా పాల్గొన్న డా.మామిడి హరికృష్ణ ప్రపంచ జీవావరణ సాహిత్యాన్ని విశ్లేషించారు. ఆత్మీయ అతిథిగా పాల్గొన్న పర్యావరణవేత్త దుశర్ల సత్యనారాయణ ప్రపంచానికి చెట్టు అమ్మ వంటిదని అన్నారు. ప్రసిద్ధ పర్యావరణ సాహితీవేత్త డా.నాగసూరి వేణుగోపాల్ కీలకోపన్యాసం చేశారు. సభకు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.ఐజాజ్ సుల్తానా అధ్యక్షత వహించారు. సదస్సు సంచాలకులు డా.కోయి కోటేశ్వర రావు, డా.జె.నీరజ సదస్సు సమన్వయం చేయగా సాంకేతిక సదస్సులలో ప్రజాకవులు సుద్దాల అశోక్ తేజ, జయరాజు, అంబటి వెంకన్న, భారతదేశ వ్యాప్తంగా వివిధ విశ్వవిద్యాలయాల నుండి విచ్చేసిన ఆచార్యులు బూదాటి వెంకటేశ్వర్లు, కొలకలూరి ఆశాజ్యోతి, సూర్యా ధనంజయ్, సాగి కమలాకర శర్మ, డా.లక్ష్మణ్ చక్రవర్తి, డా.సీతారాం, డా.ఎస్.రఘు, డా. మట్టా సంపత్ కుమార్ రెడ్డి, దోరవేటి, కస్తూరి మురళీకృష్ణ, ప్రతాప్ కుమార్ తదితరులు సాహిత్యంలోని వివిధ ప్రక్రియలలో పర్యావరణ చైతన్యం గురించి  పత్ర సమర్పణ చేశారు.

**విశ్వానికి పర్యావరణ సోయి నేర్పిన బుద్ధుడు –సిటీ కళాశాల అంతర్జాతీయ సదస్సులో సుప్రసిద్ధ ప్రజాకవి గోరటి వెంకన్న**

భారతదేశంలో బౌద్ధ కాలం నుండే ప్రకృతి సంరక్షణ ఎరుక పెరిగిందని, విశ్వానికి పర్యావరణ సోయి నేర్పింది బుద్ధుడేనని అన్నారు సుప్రసిద్ధ కవి, కేంద్ర సాహిత్య ఆకాడెమి పురస్కార గ్రహీత గోరటి వెంకన్న. ప్రభుత్వ సిటీ కళాశాల, తెలుగు విభాగం నిర్వహిస్తున్న 'తెలుగు సాహిత్యం–పర్యావరణ చైతన్యం' రెండు రోజుల అంతర్జాతీయ సదస్సులో, రెండవ రోజు జరిగిన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న వెంకన్న మాట్లాడుతూ, జీవ వైవిధ్య దృష్టి, మనిషితో పాటు సకల జీవరాశికి సమానగౌరవం ఇవ్వాలనే ప్రజాస్వామ్య స్ఫూర్తి బౌద్ధ సాహిత్యంలో కనిపిస్తునదని అన్నారు. ప్రభుత్వ సిటీ కళాశాల తెలుగు శాఖ నిర్వహిస్తున్న ఈ పర్యావరణ సదస్సు ఆ స్ఫూర్తిని చాటిచెప్తుందని గోరటి వెంకన్న కొనియాడారు. తెలుగు సాహిత్యాన్ని ఈ దృష్టితో పరిశీలించవలసిన అవసరం ఉందని ఆయన అన్నారు. కేవలం సిద్ధాంత అధ్యయనం వలన గొప్ప సాహిత్యం సృష్టించలేమని, అనుభవాల నుండి, చుట్టూ ఉన్న పరిసరాల ప్రభావం నుండి ఉత్తమ సాహిత్యం సృష్టించబడుతునదని అన్నారు. సిద్ధాంతాలు చదివి కాక, తన ఊరితో, తన వారితో, ప్రకృతితో పెనవేసుకున్న అవినాభావ సంబంధంలో నుండి తన కవిత్వం ఆవిర్భవించిందని, వాగు, వంక, చేను, చెలక, పిట్ట, చెట్టు, పుట్ట, నల్ల తుమ్మ వంటి ప్రకృతిగతమైన దృశ్యాలే తనకు ప్రేరణనిచ్చాయని అన్నారు. గ్రామీణ వృత్తి జీవితంతో ముడిపడి ఉన్న ప్రజలు, వందల పిట్టల పేర్లు, ఆవుల పేర్లు, చెట్ల పేర్లు అలవోకగా చెప్తారని, జీవ వైవిధ్యాన్ని కాపాడేది గ్రామీణ ప్రజలేనని అన్నారు. ప్రకృతితో మమేకమైన కృష్ణ శాస్త్రి కవిత్వం తనకు కంఠోపాఠమని, ఆయన ప్రభావం తన మీద ఉందని చెప్పారు. మనిషికి పర్యావరణ

సద్వినియోగ దృష్టి, సంరక్షణ సోయి ఉండాల్సిన అవసరం ఉందని, ఆ దిశగా ఈ రెండు రోజుల సదస్సు జరిగిందని తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. సాహిత్యంలో పర్యావరణ చైతన్యాన్ని గురించి మరింత విస్తృతంగా చర్చ జరగాల్సిన అవసరాన్ని ఈ సదస్సు గుర్తు చేసిందని అన్నారు. సందర్భానుసారంగా అల సెంద్రవంక, వల్లంకి తాళం పుస్తకాలలోని కవితలను ఉటంకిస్తూ, తన పాటలను పాడుతూ సాగిన వెంకన్న ఉపన్యాసం అందరినీ మంత్ర ముగ్ధుల్ని చేసింది.

సదస్సుకు అధ్యక్షత వహించిన ఆచార్య కాశీం మాట్లాడుతూ పెట్టుబడిదారీ సమాజం సృష్టించిన ఒక విధ్వంసక వాతావరణం, మనిషి అత్యాశ పర్యావరణానికి ముప్పు కలిగిస్తున్నాయని, భవిష్యత్తు తరాల వారైన విద్యార్థులు దీనిని నిశితంగా పరిశీలించాలని అన్నారు. పర్యావరణ పరిరక్షణ ప్రాధాన్యతను విస్తృతంగా ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. ప్రముఖ పర్యావరణ వేత్త, కవి మాట్లాడుతూ విశ్వంలో సహజ ప్రకృతి అనేది అంతరించిపోయిందని, అవాస్తవాన్ని వాస్తవంగా భ్రమిస్తున్నామని, ఈ భ్రమలను తొలగించుకోవలసిన అవసరం ఉందని అన్నారు. ఆచార్య దార్ల వేంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సదస్సులో డా.రెంటాల జయదేవ, శ్రీమతి గౌరీ కృపానందన్ డా.వి.శంకర్, డా.బూర్ల వెంకటేశ్వర్లు, డా. బూర్ల చంద్ర శేఖర్, డా. నందిగామ నిర్మల, డా.ఎన్.మృదుల, డా.వెల్దండి శ్రీధర్, డా.అట్టెం దత్తయ్య, విప్లవ్ కుమార్ తదితరులు వివిధ అంశాలపై పత్ర సమర్పణ చేశారు.

సదస్సు సంచాలకులు డా.కోయి కోటేశ్వర రావు, డా.నీరజ సమన్వయంలో సాగిన ముగింపు సమావేశంలో అధ్యక్షులుగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.విప్లవ్ దత్ శుక్లా, ఆత్మీయ అతిథిగా డా.యాదయ్య, డా.రత్న ప్రభాకర్ పాల్గొన్నారు. అత్యంత ఆవశ్యకమైన అంశంపై సిటీ కళాశాల నిర్వహించిన ఈ సదస్సు చాలా ప్రయోజనవంతంగా, పరిశోధనాత్మకంగా సాగిందని వివిధ విశ్వవిద్యాలయాల, కళాశాలల ఆచార్యులు ప్రశంసించారు. సదస్సు అంశాలపై క్విజ్ పోటీ నిర్వహించి విద్యార్థులకు నగదు బహుమతి అందించారు. ఈ సందర్భంగా సదస్సు నిర్వాహకులకు సేవలందించిన పౌరసేవల సిబ్బందిని సన్మానించారు.

# తెలుగు విభాగం

## ప్రభుత్వ సిటీ కళాశాల (A)

నయాపూల్, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం

# తెలుగు సాహిత్యం-పర్యావరణ చైతన్యం

రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు

**9-10 మార్చి 2023**



ఆర్థిక సౌజన్యం

**పర్యావరణ పరిరక్షణ, శిక్షణ, పరిశోధనా సంస్థ(EPTRI)**

EIACP, హైదరాబాద్

# ప్రారంభ సమావేశం

**09.03.2023**

**ఉ.10.00. గం**

సభాధ్యక్షులు

**ఆచార్య పి. బాల భాస్కర్**
ప్రిన్సిపాల్

ముఖ్య అతిథి

**శ్రీ జోగినిపల్లి సంతోష్ కుమార్**
ఎం.పి. రాజ్యసభ
వ్యవస్థాపకులు, గ్రీన్ ఇండియా ఛాలెంజ్

గౌరవ అతిథులు

**శ్రీ అరవింద్ కుమార్** IAS
ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, MA&UD

**శ్రీమతి. ఎ.వాణీ ప్రసాద్** IAS
ప్రిన్సిపల్ సెక్రటరీ & డైరెక్టర్ జనరల్ EPTRI

విశిష్ట అతిథి

**డా. మామిడి హరికృష్ణ**
సంచాలకులు, భాషా సాంస్కృతిక శాఖ
ప్రముఖ సాహితీవేత్త

ఆత్మీయ అతిథి

**శ్రీ దుశర్ల సత్యనారాయణ**
పర్యావరణవేత్త

కీలకోపన్యాసం

**డా. నాగసూరి వేణు గోపాల్**
విశ్రాంత సంచాలకులు, ప్రసార భారతి
ప్రముఖ సాహిత్యవేత్త, సైన్స్ రచయిత

ప్రత్యేక ఆహ్వానితులు

**శ్రీ నారాయణస్వామి వెంకటయోగి**
ప్రముఖ కవి, న్యూజెర్సీ, USA

## మొదటి సమావేశం

**09.03.2023**

**ఉ.11.45 గం. నుండి మ.1.15 గం.**

సభాధ్యక్షులు

**ఆచార్య బూదాటి వెంకటేశ్వర్లు**

అధ్యక్షులు, తెలుగు శాఖ, బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం

**ప్రబంధ కవిత్వం-ప్రకృతి తత్త్వం**

ఆత్మీయ అతిథి

**డా. సుద్దాల అశోక్ తేజ**

జాతీయ పురస్కార గ్రహీత, ప్రముఖ ప్రజాకవి

**నా పాట-పర్యావరణం**

పత్ర సమర్పకులు

**శ్రీ బొర్రా గోవర్ధన్**

బౌద్ధ సాహితీవేత్త

**బౌద్ధ సాహిత్యం - పర్యావరణ స్ఫూర్తి**

**ఆచార్య సాగి కమలాకర శర్మ**

BOS ఛైర్మన్, తెలుగు శాఖ

ఉస్మానియా విశ్వవిద్యాలయం

**వైదిక పురాణ సాహిత్యం- పర్యావరణ స్పృహ**

**డా. సిహెచ్. లక్ష్మణ చక్రవర్తి**

సహాయ ఆచార్యులు, తెలుగు శాఖ

తెలంగాణ విశ్వవిద్యాలయం

**తెలుగు కావ్యాలు - పర్యావరణ స్పృహ**

**శ్రీ ఎం.నారాయణ శర్మ**

ప్రముఖ విమర్శకులు

**పురాణాలు - పర్యావరణం**

**డా.శశిధర్**

పర్యావరణ విశ్లేషకులు, గుంటూరు

**పర్యావరణ ఉద్యమాలు- దశ దిశ**

## రెండవ సమావేశం

**09.03.2023**

**మ.1.45 గం. నుండి సా.3.15 గం**

సభాధ్యక్షులు

**ఆచార్య కొలకలూరి ఆశాజ్యోతి**

అధ్యక్షులు, తెలుగు శాఖ , బెంగళూరు విశ్వవిద్యాలయం

**కన్నడ సాహిత్యం-పర్యావరణ స్పృహ**

ఆత్మీయ అతిథి

**శ్రీ జయరాజు**

ప్రముఖ ప్రజాకవి, గాయకుడు

**నా పాట-పర్యావరణం**

పత్ర సమర్పకులు

**డా.ఆర్.సీతారామారావు**

అసోసియేట్ ప్రొఫెసర్, తెలుగు శాఖ

SR&BGNR ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఖమ్మం

**ప్రజావాగ్గేయ సాహిత్యం- పర్యావరణ చైతన్యం**

**డా.ఎస్.రఘు**

సహాయాచార్యులు, తెలుగు శాఖ

ఉస్మానియా విశ్వవిద్యాలయం

**లఘు కవితా ప్రక్రియలు-పర్యావరణ స్ఫూర్తి**

**శ్రీ కస్తూరి మురళీకృష్ణ**

ప్రముఖ రచయిత

**సైన్స్ ఫిక్షన్ సాహిత్యం - పర్యావరణం**

**డా.మోకా ప్రతాప్ కుమార్**

సహాయాచార్యులు (C), తెలుగు శాఖ

ఆంధ్ర విశ్వవిద్యాలయం

**ఆధునిక వచన కవిత్వం**

**పర్యావరణ చైతన్యం**

## మూడవ సమావేశం

**09.03.2023**

**సా.3.30 గం. నుండి సా.5.00 గం**

అధ్యక్షులు

**ఆచార్య సూర్యా ధనంజయ్**

తెలుగు శాఖ,
ఉస్మానియా విశ్వవిద్యాలయం

**గిరిజన సంస్కృతి-పర్యావరణ తత్త్వం**

ఆత్మీయ అతిథి

**శ్రీ అంబటి వెంకన్న**

ప్రముఖ ప్రజాకవి

**నా పాట-పర్యావరణం**

పత్ర సమర్పకులు

**ఆచార్య కిన్నెర శ్రీదేవి**

తెలుగు శాఖ,
ద్రవిడ విశ్వవిద్యాలయం

**ఆధునిక కథ - పర్యావరణ స్ఫూర్తి**

**దోరవేటి (వి.చెన్నయ్య)**

విశ్రాంత తెలుగు పండితులు

**ఆధునిక శతకాలు-పర్యావరణ పరిరక్షణ**

**శ్రీ సిద్ధార్థ**

ప్రముఖ కవి

**సత్య శ్రీనివాస్ 'మట్టిగూడు' - పర్యావరణ స్ఫూర్తి**

**శ్రీ.కె.పి..అశోక్ కుమార్**

ప్రముఖ విమర్శకులు

**ఆధునిక నవల - పర్యావరణ చైతన్యం**

**డా.గుర్రం సీతారాములు**

ప్రముఖ సాహిత్య పరిశోధకులు

**ఆంగ్ల సాహిత్యం - పర్యావరణ స్పృహ**

## నాలుగవ సమావేశం

**10.03.2023**

**ఉ.10.00 గం. నుండి 11.30 గం**

అధ్యక్షులు

**ఆచార్య సి. కాశీం**

అధ్యక్షులు, తెలుగు శాఖ
ఉస్మానియా విశ్వవిద్యాలయం

**తెలంగాణ పాట - పర్యావరణ సోయి**

ఆత్మీయ అతిథి

**శ్రీ గోరటి వెంకన్న** MLC

కేంద్ర సాహిత్య అకాడెమీ పురస్కార గ్రహీత

**నా పాట-పర్యావరణం**

పత్ర సమర్పకులు

**గౌరీ కృపానందన్**

ప్రముఖ అనువాదకులు
కేంద్ర సాహిత్య అకాడెమీ పురస్కార గ్రహీత

**తమిళ సాహిత్యం-పర్యావరణ చైతన్యం**

**డా.సూరం శ్రీనివాసులు**

కవి, అష్టావధాని, నెల్లూరు

**సంస్కృత సాహిత్యం- పర్యావరణ స్ఫూర్తి**

**తల్లావజ్ఝల శివాజి**

ప్రముఖ రచయిత, పాత్రికేయులు

**ప్రాచీన సాహిత్యం - పర్యావరణ స్పృహ**

**డా.రెంటాల జయదేవ**

చీఫ్ సబ్ ఎడిటర్, సాక్షి

**ప్రపంచ సినిమా-పర్యావరణ చైతన్యం**

**డా.పత్తిపాక మోహన్**

ప్రాంతీయ సంచాలకులు, NBT, బెంగళూరు

**బాల సాహిత్యం- పర్యావరణ ఎరుక**

## ఐదవ సమావేశం

**10.03.2023**

**ఉ.11.45 గం. నుండి మ.1.15 గం.**

అధ్యక్షులు

**ఆచార్య పులికొండ సుబ్బాచారి**

విశ్రాంతాచార్యులు,

తెలుగు శాఖ, ద్రవిడ విశ్వవిద్యాలయం

**జానపద విజ్ఞానం-పర్యావరణం**

ఆత్మీయ అతిథి

**శ్రీ మాట్ల తిరుపతి**

ప్రముఖ ప్రజాకవి

**నా పాట-పర్యావరణం**

పత్ర సమర్పకులు

**ఆచార్య జి.వి. రత్నాకర్**

అధ్యక్షులు, హిందీ శాఖ , MANUU

**హిందీ సాహిత్యం-పర్యావరణ స్పృహ**

**శ్రీ తల్లావజ్ఝల పతంజలిశాస్త్రి**

ప్రముఖ రచయిత, పర్యావరణవేత్త

**దేవర కోటేసు నవల - పర్యావరణ స్ఫూర్తి**

**శ్రీ సత్య శ్రీనివాస్**

ప్రముఖ కవి, పర్యావరణవేత్త

**పర్యావరణ, జీవావరణ కవిత్వం-పరిశీలన**

**డా. పెళ్లకూరి సునీల్**

తెలుగు పండితులు, నెల్లూరు

**దీర్ఘ కవితలు- పర్యావరణ స్ఫూర్తి**

**శ్రీ రాపోలు సీతారామరాజు**

కవి, విమర్శకులు, దక్షిణాఫ్రికా

**ఆఫ్రికన్ సాహిత్యం - పర్యావరణ చైతన్యం**

## ఆరవ సమావేశం

**10.03.2023**

**మ.1.45 గం. నుండి సా.3.30. గం**

అధ్యక్షులు

**ఆచార్యదార్ల వెంకటేశ్వర రావు**

అధ్యక్షులు, తెలుగు శాఖ

హైదరాబాద్ కేంద్ర విశ్వవిద్యాలయం

**ఆధునిక కవిత్వం-జల సంరక్షణ**

ఆత్మీయ అతిథి

**శ్రీ యశ్‌పాల్**

ప్రముఖ ప్రజాకవి

**నా పాట-పర్యావరణం**

పత్ర సమర్పకులు

**డా. బెల్లి యాదయ్య**

ప్రిన్సిపాల్ (FAC), ప్రభుత్వ డిగ్రీ కళాశాల, రామన్నపేట

**ఆధునిక కవిత్వం-వృక్ష సంరక్షణ**

**డా. ఎన్. మృదుల**

అధ్యక్షులు, తెలుగు శాఖ, ప్ర డి క (మహిళా), బేగంపేట్

**సంస్కృత కావ్యాలు-పర్యావరణం**

**డా. తండు కృష్ణ కౌండిన్య**

అధ్యక్షులు , తెలుగు శాఖ, NG కళాశాల, నల్గొండ

**కరోనా పాటలు – పర్యావరణం**

**డా. వి. శంకర్**

తెలుగు శాఖ, ప్ర డి క, కామారెడ్డి

**వర్తమాన కవిత్వంలో వన సంరక్షణ**

# ఏడవ (సమాంతర ) సమావేశం

**10.03.2023, వేదిక: AV హాల్**

**ఉ.10.00. నుండి 12.30 గం.**

అధ్యక్షులు

**డా. జె. నీరజ**

సహాయాచార్యులు, తెలుగు శాఖ

ప్రభుత్వ సిటీ కళాశాల, నయాపూల్

**'కొల్లేటి జాడలు'-పర్యావరణ చైతన్యం**

పత్ర సమర్పకులు

**డా. జె. భారతి**

అధ్యక్షులు,

తెలుగు శాఖ, ప్ర డి క, విద్యానగర్

**చిగురుమళ్ల శ్రీనివాస్ శతకాలు-**

**పర్యావరణ చైతన్యం**

**డా. వెల్దండి శ్రీధర్**

సహాయాచార్యులు,

తెలుగు శాఖ, ప్ర డి క (మహిళ), గజ్వేల్

**సమకాలీన తెలంగాణ కథలు -పర్యావరణం**

**డా. మట్టా సంపత్కుమార్ రెడ్డి**

అధ్యక్షులు,

తెలుగు శాఖ, ప్ర డి క (మహిళ), కరీంనగర్

**పల్లె భాష- పర్యావరణ ప్రతీకాత్మకత**

**శ్రీ. బూర్ల వెంకటేశ్వర్లు**

అధ్యక్షులు, తెలుగు శాఖ, హుస్నాబాద్

**వర్తమాన కవిత్వం-మట్టి తత్త్వం**

అధ్యక్షులు

**శ్రీమతి అవధానం సుజాత**

సహాయాచార్యులు, తెలుగు శాఖ

ప్రభుత్వ సిటీ కళాశాల, నయాపూల్

**దృశ్యాదృశ్యం నవల- పర్యావరణ స్పృహ**

పత్ర సమర్పకులు

**డా. బూర్ల చంద్ర శేఖర్**

సహాయాచార్యులు,

తెలుగు శాఖ, ప్ర డి క, జగిత్యాల

**ప్రపంచీకరణ వ్యతిరేక కవిత్వం**

**పర్యావరణ స్పృహ**

**డా. నందిగామ నిర్మల**

అధ్యక్షులు, తెలుగు శాఖ, ప్ర డి క, కోదాడ

**సూరం శ్రీనివాసులు 'స్థావర జంగమం'**

**పర్యావరణ స్పృహ**

**డా. అట్టెం దత్తయ్య**

తెలుగు సహాయాచార్యులు, SV కళాశాల, న్యూఢిల్లీ

**వర్తమాన పద్యకావ్యాలు-పర్యావరణ చైతన్యం**

**డా. తిరునగరి శ్రీనివాస్**

అకడమిక్ కౌన్సిలర్, BRAOU

**ఎ. విద్యాసాగర్ 'మనిషాకడే విడిగా**

**మనలేడు'-పర్యావరణ చైతన్యం**

# ఎనిమిదవ (సమాంతర) సమావేశం

**10.03.2023, వేదిక: AV హాల్**

**మ.1.30. నుండి మ. 3.00 గం.**

అధ్యక్షులు

**డా.కోయి కోటేశ్వర రావు**

అధ్యక్షులు , తెలుగు శాఖ

ప్రభుత్వ సిటీ కళాశాల, నయాపూల్

**సుద్దాల అశోక్ తేజ 'నేను అడవిని మాట్లాడుతున్నాను'- పర్యావరణ స్పృహ**

పత్ర సమర్పకులు

**డా. ఎస్. రమాదేవి**

అధ్యక్షులు, సంస్కృత విభాగం,

ప్రభుత్వ సిటీ కళాశాల, నయాపూల్

**పంచ మహాకావ్యాలు-పర్యావరణ స్పృహ**

**శ్రీ ఎం. విప్లవ కుమార్**

ప్రముఖ రచయిత, న్యాయవాది

**జయరాజు పాటలు-ప్రకృతి కవిత్వం**

**శ్రీ బైరెడ్డి సతీష్**

ఆంగ్ల సహాయాచార్యులు, ప్ర డి క, మహబూబ్ నగర్

**ప్రపంచీకరణ సాహిత్యం- పర్యావరణ స్పృహ**

**డా.ఎం.వెంకట రమణ**

తెలుగు సహాయాచార్యులు (C),

SR&BGNR ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఖమ్మం

**కరోనా నేపథ్య కవిత్వం-పర్యావరణ సోయి**

**డా.మామిడాల రమేశ్**

తెలుగు సహాయాచార్యులు, ప్ర డి క, కూకట్‌పల్లి

**గోరటి వెంకన్న పాటలు-పర్యావరణం**

అధ్యక్షులు

**డా. ఎన్. అనంతలక్ష్మి**

సహాయాచార్యులు, తెలుగు శాఖ

ప్రభుత్వ సిటీ కళాశాల, నయాపూల్

**'ఒంటరి' నవల-పర్యావరణ చైతన్యం**

పత్ర సమర్పకులు

**డా.రాకేశ్ భవనీ**

తెలుగు సహాయాచార్యులు , ప్ర డి క, హయత్ నగర్

**ఆకుపచ్చని పొద్దు పొడుపు-పర్యావరణ చైతన్యం**

**శ్రీమతి బి. కేథరీన**

తెలుగు అధ్యాపకులు, తెలుగు శాఖ

ప్రభుత్వ సిటీ కళాశాల, నయాపూల్

**కథ (2013)-పర్యావరణ చైతన్యం**

**శ్రీమతి అజ్మీర సుజాత**

తెలుగు అధ్యాపకులు, తెలుగు శాఖ

ప్రభుత్వ సిటీ కళాశాల, నయాపూల్

**నన్నయ మహాభారతం-పర్యావరణం**

**డా. పి. కమల సుధారాణి**

తెలుగు అధ్యాపకులు(c), తెలుగు శాఖ

ప్రభుత్వ సిటీ కళాశాల, నయాపూల్

**మనుచరిత్ర-పర్యావరణం**

**శ్రీ వరద వేణు**

పరిశోధక విద్యార్థి, OU

**వర్తమాన కవిత్వం-పర్యావరణ చైతన్యం**

## ముగింపు సమావేశం

**10.03.2023**

**సా. 3.45 గం. నుండి సా. 4.30. గం**

సభాధ్యక్షులు

**ఆచార్య పి. బాల భాస్కర్**

ప్రిన్సిపాల్

విశిష్ట అతిథి

**శ్రీ దేశపతి శ్రీనివాస్**

ప్రముఖ కవి, OSD, CMO

ఆత్మీయ అతిథులు

**డా. ఐజాజ్ సుల్తానా** వైస్ ప్రిన్సిపాల్

**డా. విప్లవ్ దత్ శుక్లా** వైస్ ప్రిన్సిపాల్

**డా. ఇ. యాదయ్య** అధ్యక్షులు, రసాయన శాస్త్ర విభాగం

**డా. జె. రత్న ప్రభాకర్** అధ్యక్షులు, వాణిజ్య శాస్త్ర విభాగం

సదస్సు నివేదిక

సంచాలకులు

**డా. కోయి కోటేశ్వర రావు**
అధ్యక్షులు, తెలుగు శాఖ

**డా. జె. నీరజ**
సహాయాచార్యులు, తెలుగు శాఖ

సమన్వయ కర్త

**డా. ఎం. సునీల**

శాస్త్రవేత్త, EIACP కో ఆర్డినేటర్, EPTRI

నిర్వహణ సంఘం

**శ్రీమతి అవధానం సుజాత**
సహాయాచార్యులు

**శ్రీమతి సుజాత అజ్మీర**
తెలుగు అధ్యాపకులు

**డా. పి. కమల సుధారాణి**
తెలుగు అధ్యాపకులు (c)

**డా. ఎన్. అనంత లక్ష్మి**
సహాయాచార్యులు

**డా. కె. జ్యోతి**
శాస్త్రవేత్త, EIACP-EPTRI

**డా. డి. వీరాంజనేయులు**
శాస్త్రవేత్త, EIACP-EPTRI

**శ్రీమతి బి. కేథరీన**
తెలుగు అధ్యాపకులు


Sri Arvind Kumar IAS, Spl Chief Secretary, Govt. of Telangana


Smt.Vani Prasad IAS, Director General EPTRI



Dr.Mamidi Harikrishna, Director, Dept of Language & Culture, Telangana



Students and Faculty listening to the Speakers



Sri.Goreti Venkanna, Renowned Poet, Central Sahitya Academy Awardee, MLC, TS



Dr.Rentala Jayadev, Senior Journalist

NEWS CLIPPINGS OF 1st and 2nd DAY

నవతెలంగాణ

# సుస్థిర మనుగడ కోసం పర్యావరణ స్పృహ అవసరం

● అంతర్జాతీయ సదస్సులో ప్రత్యేక ప్రధాన

## కార్యదర్శి అరవింద్ కుమార్



నవతెలంగాణ-హైదరాబాద్

భావితరాల సుస్థిర మనుగడ కోసం ప్రతిమనిషికీ పర్యా వరణ స్పృహ ఎంతో అవసరమని, పర్యావరణ పరిరక్షణ ఎరుకతో, జీవ వైవిధ్యాన్ని సంరక్షిస్తూ మనుషులు తమ జీవన శైలిని తీర్చిదిద్దుకోవాలని రాష్ట్ర ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ అన్నారు. ప్రభుత్వ సిటీ కళాశాల, తెలుగు విభాగం నిర్వహిస్తున్న 'తెలుగు సాహిత్యం-పర్యావరణ చైతన్యం' రెండు రోజుల అంతర్జా తీయ సదస్సులో గౌరవ అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లా డుతూ.. మన పిల్లల కోసం ఎన్ని ఆస్తులు కూడ బెట్టాం అన్నది ముఖ్యం కాదు, వారు ఆరోగ్యకరంగా జీవించేందుకు నివాసయోగ్యమైన వాతావరణం కల్పిస్తు న్నామా లేదా అన్నది ప్రధానమన్నారు. ఈ రకమైన దార్శ నిక దృష్టితోనే రాష్ట్రంలో 24 శాతం ఉన్న పచ్చదనాన్ని 33% పెంచడానికి సీఎం కేసీఆర్ 2015లో తెలంగాణకు హరితహారం అనే కార్యక్రమాన్ని సంకల్పించారని అన్నారు. 230 కోట్ల మొక్కలు నాటాలన్న లక్ష్యాన్ని ఏడేండ్లలోనే సాధించి ఇవ్వాళ దేశంలో మిగిలిన రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందని అన్నారు. 2021 అటవీ సర్వే నివేదిక ప్రకారం గడచిన రెండు సంవత్సరాలలో దేశంలో అటవీ ప్రాంతం, పచ్చదనం పెంపు పెరిగిందని, దీనిలో రాష్ట్ర భాగస్వామ్యం గణనీయ ుమని అన్నారు. విశ్వనగరంగా ఎదుగుతున్న హైదరాబాద్ ప్రపంచ దేశాల సరసన నిలబడిన ఏకైక నగరంగా, ఐక్యరాజ్యసమితికి చెందిన ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ (ఎఫ్ఏఓ) నుంచి గుర్తింపు పొందిందన్నారు. అజామ్ హాల్, గ్రంథాలయానికి త్వరలోనే పునరుద్ధరిస్తా మన్నారు. ఈ కళా శాలకు తొలిసారిగా వస్తున్నానని, డిగ్రీ అడ్మిషన్లలో సిటీ కళాశాల రాష్ట్రంలోనే ప్రథమస్థానంలో ఉండటం గర్వకారణమన్నారు, ఇలాంటి అపురూప కట్టడాలను కాపాడు కోవలసిన అవసరం ఉందన్నారు.రబీంద్రనాథ్ ఠాగూర్, సర్వేపల్లి రాధాకృష్ణన్, మహమ్మద్ అలీ జిన్నా ప్రసంగిం చిన అజామ్ హాల్, గొప్ప పుస్తక సంపద కలిగిన గ్రంథాలయం అన్నారు. ఈ సంపద పురా వారసత్వ వైభవాన్ని సంతరిం చుకోవ టానికి అవసరమైన అన్నీ చర్యలు సత్వరమే చేపడతామన్నారు.

సభలో మరో గౌరవ అతిథిగా పాల్గొన్న పర్యావరణ పరిరక్షణ శిక్షణ, పరిశోధనా సంస్థ డైరెక్టర్ జనరల్ వాణీ ప్రసాద్ మాట్లాడుతూ..మనిషి దురాశకు, విచ్చలవిడి తనానికి మరో నాలుగు భూగోళాలైనా సరిపోవని అన్నారు. కేంద్రం ప్రభుత్వం 'పర్యావరణం కోసం జీవన శైలి' అనే నినాదం తీసుకువచ్చిందన్నారు. డాక్టర్.మామిడి హరికృష్ణ ప్రపంచ జీవావరణ సాహిత్యాన్ని విశ్లేషించారు. పర్యావర ణవేత్త దుశర్ల సత్యనారాయణ ప్రపంచానికి చెట్టు అమ్మ వంటిదన్నారు. డాక్టర్.నాగసూరి వేణుగోపాల్ కీలకోప న్యాసం చేశారు. సభకు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్. ఐజాజ్ సుల్తానా అధ్యక్షత వహించారు. సదస్సు సంచాల కులు డాక్టర్.కోయి కోటేశ్వర రావు, డాక్టర్.జె.నీరజ సదస్సు సమన్వయం చేయగా సాంకేతిక సదస్సులలో ప్రజాకవులు సుద్దాల అశోక్ తేజ, జయరాజు, అంబటి వెంకన్న, భారతదేశ వ్యాప్తంగా వివిధ విశ్వవిద్యాలయాల నుండి విచ్చే సిన ఆచార్యులు బూదాటి వెంకటేశ్వర్లు, కొలక లూరి ఆశా జ్యోతి, సూర్యా ధనంజయ్, సాగి కమలాకర శర్మ, డాక్టర్. లక్ష్మణ్ చక్రవర్తి, డాక్టర్.సీతారాం, డాక్టర్.ఎస్.రఘు, డాక్టర్. మట్టా సంపత్ కుమార్ రెడ్డి, దోరవేటి, కస్తూరి మురళీకృష్ణ, ప్రాతాప్ కుమార్ తదితరులు సాహిత్యంలోని వివిధ ప్రక్రియ లలో పర్యావరణ చైతన్యం గురించి పత్ర సమర్పణ చేశారు.

Date: 10/03/2023, Edition: HYDERABAD MAIN, Page: 12
Source : https://epaper.navatelangana.com/

హైదరాబాద్ శుక్రవారం 10 మార్చి 2023 నమస్తే తెలంగాణ

# మానవ మనుగడ ప్రకృతితోనే ముడి..

## రాష్ట్ర ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్విండ్ కుమార్

చార్మినార్/చాంద్రాయణగుట్ట, మార్చి 9: భావితరాల మనుగడ కోసం ప్రతిఒక్కరూ పర్యావరణంపై స్పృహ పెంచుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, ఐఏఎస్ అర్విందకుమార్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సిటీ కళాశాలలో తెలుగు సాహిత్యం-పర్యావరణ చైతన్యం అంశంపై రెండు రోజుల సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ పర్యావరణంతో పాటు జీవ వైవిధ్యాన్ని సంరక్షించుకోవాలన్నారు. పిల్లల కోసం ఎన్ని ఆస్తులు కూడబెట్టామన్నది ముఖ్యం కాదని.. వారికి నివాసయోగ్యమైన వాతావరణం కల్పిస్తున్నామా లేదా అన్నదే ప్రధానమన్నారు. రాష్ట్రంలో 24 శాతం ఉన్న పచ్చదనాన్ని 33 శాతం పెంచేందుకు సీఎం కేసీఆర్ 2015 నుంచి హరితహారం కార్యక్రమాన్ని చేపట్టి 230 కోట్ల మొక్కలను పెంచారని గుర్తు చేశారు. కొవిడ్ సమయంలోనూ రాష్ట్ర ప్రజలు హరితహారంలో పాల్గొని విజయవంతం చేయడం గొప్ప విషయమన్నారు. 2021 అటవీ సర్వే నివేదిక ప్రకారం గడిచిన రెండేండ్లలో పచ్చదనం పెరిగిందని.. ఇందుకు రాష్ట్ర భాగస్వామ్యం గణనీయమని కొనియాడారు. ఐక్యరాజ్య సమితికి చెందిన ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ నుంచి గుర్తింపు పొందిన ఏకైన నగరం హైదరాబాద్ కావడం అందరికి గర్వకారణమన్నారు. దేశం, రాష్ట్రానికి ఎంతోమంది ముఖ్యమంత్రులు, గవర్నర్లు, మంత్రులు, మేధావులను అందించిన సిటీ కాలేజీకి రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అజామ్‌హాల్ గ్రంథాలయాన్ని త్వరలో పునరుద్ధరిస్తామన్నారు. ఐఏఎస్ వాణిప్రసాద్ మాట్లాడుతూ మనిషి అవసరాలు తీర్చడానికే ప్రకృతి ఉందని.. మనిషి విచ్చలవిడితనానికి నాలుగైదు భూగోళాలైనా సరిపోవన్నారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథి మామిడి హరికృష్ణ, పర్యావరణవేత్త దుశర్ల సత్యనారాయణ, సాహితీవేత్త డాక్టర్ నాగసూరి వేణుగోపాల్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఐజాజ్ సుల్తాన, సంచాలకులు డాక్టర్ కోయి వేంకటేశ్వర్‌రావు, డాక్టర్ జె.నీరజ, ప్రజా కవులు సుద్దాల అశోక్‌తేజ, జయరాజు, అంబటి వెంకన్న, ఆచార్యులు బూదాటి వెంకటేశ్వర్లు, కొలకలూరి ఆశాజ్యోతి, సూర్యాధనంజయ్, సాగి కమలాకర శర్మ, డాక్టర్ లక్ష్మణ్ చక్రవర్తి, డాక్టర్ సీతారాం, డాక్టర్ ఎస్.రఘు, డాక్టర్ మట్టా సంపత్ కుమార్ రెడ్డి, దోరవేటి, కస్తూరి మురళీ కృష్ణ, ప్రతాప్ కుమార్ పాల్గొన్నారు.



రాష్ట్ర ప్రత్యేకప్రధాన కార్యదర్శి అర్వింద్ కుమార్‌ను సన్మానిస్తున్న ముఖ్య అతిథులు

# పర్యావరణ పరిరక్షణతోనే మనుగడ

**చార్మినార్:** భావితరాల సుస్థిర మనుగడ కోసం ప్రతి మనిషికీ పర్యావరణ స్పృహ ఎంతో అవసరమని, పర్యావరణ పరిరక్షణ ఎరుకతో జీవ వైవిధ్యాన్ని సంరక్షిస్తూ మనుషులు తమ జీవనశైలిని తీర్చిదిద్దుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్‌కుమార్ అన్నారు. ప్రభుత్వ సిటీ కళాశాల, తెలుగు విభాగం నిర్వహిస్తున్న 'తెలుగు సాహిత్యం-పర్యావరణ చైతన్యం'పై రెండు రోజుల అంతర్జాతీయ సదస్సులో గౌరవ అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ... మన పిల్లల కోసం ఎన్ని ఆస్తులు కూడబెట్టామన్నది ముఖ్యం కాదన్నారు. వారు ఆరోగ్యంగా జీవించేందుకు నివాసయోగ్యమైన వాతావరణం కల్పిస్తున్నామా? లేదా? అన్నదే ప్రధానమన్నారు. ఈ దృష్టితోనే రాష్ట్రంలో 24 శాతం ఉన్న పచ్చదనాన్ని 33 శాతంగా పెంచడానికి ముఖ్యమంత్రి కేసీఆర్ 2015లో తెలంగాణ హరితహారం కార్యక్రమాన్ని సంకల్పించారన్నారు. మానవుల దురాశ, విచ్చలవిడితనానికి మరో నాలుగు భూగోళాలైనా సరిపోవని పర్యావరణ పరిరక్షణ శిక్షణ, పరిశోధనా సంస్థ డైరెక్టర్ జనరల్ వాణీప్రసాద్ అన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఐజాజ్ సుల్తానా అధ్యక్షతన జరిగిన సదస్సులో డాక్టర్ మామిడి హరికృష్ణ, సాహితీవేత్త డాక్టర్ నాగనూరి వేణుగోపాల్, సంచాలకులు డాక్టర్ కోయి కోటేశ్వర్‌రావు, డాక్టర్ జె.నీరజ, ప్రజా కవులు సుద్దాల అశోక్‌తేజ, జయరాజు, అంబటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అర్వింద్‌కుమార్

Date: 10/03/2023 Edition: Hyderabad (Hyderabad) Page: 12

# బౌద్ధ సాహిత్యంలో ప్రజాస్వామ్య స్ఫూర్తి

- విశ్వానికి పర్యావరణ సోయి నేర్పిన మహనీయుడు బుద్ధుడు
- సిటీ కాలేజీ అంతర్జాతీయ సదస్సులో కవి, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న

**హైదరాబాద్ బ్యూరో, వేద న్యూస్:** భారతదేశంలో బౌద్ధ కాలం నుంచే ప్రకృతి సంరక్షణ ఎరుక పెరిగిందని, విశ్వానికి పర్యావరణ సోయి నేర్పింది బుద్ధుడేనని కవి, కేంద్ర సాహిత్య ఆకాడమీ పురస్కార గ్రహీత, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న అన్నారు. హైదరాబాద్ ప్రభుత్వ సిటీ కాలేజీ తెలుగు విభాగం నిర్వహిస్తున్న 'తెలుగు సాహిత్యం-పర్యావరణ చైతన్యం' రెండ్రోజుల అంతర్జాతీయ సదస్సులో, రెండో రోజు శుక్రవారం జరిగిన సదస్సులో ముఖ్య అతిథిగా వెంకన్న పాల్గొని మాట్లాడారు. జీవ వైవిధ్య దృష్టి, మనిషితో పాటు సకల జీవరాశికి సమానగౌరవం ఇవ్వాలనే ప్రజాస్వామ్య స్ఫూర్తి బౌద్ధ సాహిత్యంలో కనిపిస్తోందని తెలిపారు. ప్రభుత్వ సిటీ కాలేజీ తెలుగు శాఖ నిర్వహిస్తున్న ఈ పర్యావరణ సదస్సు ఆ స్ఫూర్తిని చాటిచెప్తుందని గోరటి వెంకన్న కొనియాడారు. తెలుగు సాహిత్యాన్ని ఈ దృష్టితో పరిశీలించవల సిన అవసరం ఉందని ఆయన అన్నారు. కేవలం సిద్ధాంత అధ్యయనం వల్ల గొప్ప సాహిత్యం సృష్టించలేమని, అనుభవాల నుంచి చుట్టూ ఉన్న పరిసరాల ప్రభావం నుండి ఉత్తమ సాహిత్యం సృష్టించబడుతునదని వివరించారు. సిద్ధాంతాలు చదివి కాక, తన ఊరితో, తన వారితో, ప్రకృతితో పెనవేసుకున్న అవినాభావ సంబంధంలో నుంచి తన కవిత్వం ఆవిర్భవించిందని చెప్పారు. వాగు, వంక, చేను, చెలక, పిట్ట, చెట్టు, పుట్ట, నల్ల తుమ్మ వంటి ప్రకృతిగతమైన దృశ్యాలే తనకు ప్రేరణనిచ్చాయని స్పష్టం చేశారు. గ్రామీణ వృత్తి జీవితంతో ముడిపడి ఉన్న ప్రజలు, వందల పిట్టల పేర్లు, ఆవుల పేర్లు, చెట్ల పేర్లు అలవోకగా చెప్తారని, జీవ వైవిధ్యాన్ని కాపాడేది గ్రామీణ ప్రజలేనని తెలిపారు. ప్రకృతితో మమేకమైన కృష్ణ శాస్త్రి కవిత్వం తనకు కంఠోపాఠమని, ఆయన ప్రభావం తన మీద ఉందని చెప్పారు. మనిషికి పర్యావరణ సద్వినియోగ దృష్టి, సంరక్షణ సోయి ఉండాల్సిన అవసరం ఉందని, ఆ దిశగా ఈ రెండు రోజుల సదస్సు జరిగిందని తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. సాహిత్యంలో పర్యావరణ చైతన్యాన్ని గురించి మరింత విస్తృతంగా చర్చ జరగాల్సిన అవసరాన్ని ఈ సదస్సు గుర్తు చేసిందన్నారు. సందర్భాను సారంగా అలసెంద్రవంక, వల్లంకి తాళం పుస్తకాలలోని కవితలను ఉటంకిస్తూ, తన పాటలను పాడుతూ సాగిన వెంకన్న ఉపన్యాసం అందరినీ మంత్ర ముగ్ధుల్ని చేసింది.



సదస్సులో ప్రసంగిస్తున్న కవి, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న

**మనిషి అత్యాశతో పర్యవరాణినికి ముప్పు: కాశీం**

సదస్సుకు అధ్యక్షత వహించిన ఆచార్య కాశీం మాట్లాడుతూ పెట్టుబడిదారీ సమాజం సృష్టించిన ఒక విధ్వంసక వాతావరణం, మనిషి అత్యాశ పర్యావరణానికి ముప్పు కలిగిస్తున్నాయని తెలిపారు. భవిష్యత్తు తరాల వారైన విద్యార్థులు దీనిని నిశితంగా పరిశీలించాలని సూచించారు. ఆచార్య దార్ల వేంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సదస్సులో డా.రెంటాల జయదేవ, శ్రీమతి గౌరీ కృపానందన్ డా.వి.శంకర్, డా.బూర్ల వెంకటేశ్వర్లు, డా. బూర్ల చంద్ర శేఖర్, డా. నందిగామ నిర్మల, డా.ఎస్. మృదుల, డా.వెల్దండి శ్రీధర్, డా.అట్టెం దత్తయ్య, విప్లవ్ కుమార్ తదితరులు వివిధ అంశాలపై పత్రాలు సమర్పించారు. సదస్సు సంచాలకులు డా.కోయి కోటేశ్వర రావు, డా.నీరజ సమన్వయంలో సాగిన ముగింపు సమావేశంలో అధ్యక్షులుగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.విప్లవ్ దత్ శుక్లా, ఆత్మీయ అతిథిగా డా.యాదయ్య, డా.రత్న ప్రభాకర్ పాల్గొన్నారు. సదస్సు అంశాలపై క్విజ్ పోటీ నిర్వహించి విద్యార్థులకు నగదు బహుమతి అందించారు. ఈ సందర్భంగా సదస్సు నిర్వాహకులకు సేవలందించిన పౌరసేవల సిబ్బందిని సన్మానించారు.

వేద న్యూస్
11 Mar 2023 - Page 3

# విశ్వానికి పర్యావరణ సోయి నేర్పిన బుద్ధుడు

- సుప్రసిద్ధ ప్రజాకవి గోరటి వెంకన్న
- సిటీ కళాశాల అంతర్జాతీయ సదస్సు

**నవతెలంగాణ-హైదరాబాద్**

మన దేశంలో బౌద్ధ కాలం నుంచే ప్రకృతి సంరక్షణ ఎరుక పెరిగిందనీ, విశ్వానికి పర్యావరణ సోయి నేర్పింది బుద్ధుడేనని సుప్రసిద్ధ కవి, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత గోరటి వెంకన్న అన్నారు. ప్రభుత్వ సిటీ కళాశాల, తెలుగు విభాగం నిర్వహిస్తున్న 'తెలుగు సాహిత్యం-పర్యావరణ చైతన్యం' రెండు రోజుల అంతర్జాతీయ సదస్సులో, రెండవ రోజు జరిగిన సదస్సులో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొనీ మాట్లాడుతూ జీవ వైవిధ్య దృష్టి, మనిషితో పాటు సకల జీవరాశికి సమానగౌరవం ఇవ్వాలనే ప్రజాస్వామ్య స్ఫూర్తి బౌద్ధ సాహిత్యంలో కనిపిస్తున్న దన్నారు. ప్రభుత్వ సిటీ కళాశాల తెలుగు శాఖ నిర్వహిస్తున్న ఈ పర్యావరణ సదస్సు ఆ స్ఫూర్తిని చాటిచెప్తుందని కొనియాడారు. తెలుగు సాహిత్యాన్ని ఈ దృష్టితో పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు. కేవలం సిద్ధాంత అధ్యయనం వల్ల గొప్ప సాహిత్యం సృష్టించలేమనీ, అనుభవాల నుంచి చుట్టూ ఉన్న పరిసరాల ప్రభావం నుంచి ఉత్తమ సాహిత్యం సృష్టించబడుతునదన్నారు. సిద్ధాంతాలు చదివి కాక, తన ఊరితో, తన వారితో, ప్రకృతితో



పెనవేసుకున్న అవినాభావ సంబంధంలో నుంచి తన కవిత్వం ఆవిర్భవించిందనీ, వాగు, వంక, చేను, చెలక, పిట్ట, చెట్టు, పుట్ట, నల్ల తుమ్మ వంటి ప్రకృతిగతమైన దృశ్యాలే తనకు ప్రేరణనిచ్చాయని చెప్పారు. సభ అధ్యక్షులు ఆచార్య కాశీం మాట్లాడుతూ పెట్టుబడిదారీ సమాజం సృష్టించిన ఒక విధ్వంసక వాతావరణం, మనిషి అత్యాశ పర్యావరణానికి ముప్పు కలిగిస్తున్నాయన్నారు. భవిష్యత్ తరాల వారైన విద్యార్థులు దీన్ని నిశితంగా పరిశీలించాలన్నారు. పర్యావరణ పరిరక్షణ ప్రాధాన్యతను విస్తతంగా ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. ప్రముఖ పర్యావరణ వేత్త, కవి మాట్లాడుతూ విశ్వంలో సహజ ప్రకృతి అనేది అంతరించిపోయిందనీ, అవాస్తవాన్ని వాస్తవంగా భ్రమిస్తున్నామనీ, ఈ భ్రమలను తొలగించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆచార్య దార్ల వేంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సదస్సులో డాక్టర్. రెంటాల జయదేవ, గౌరీ కపానందన్ డాక్టర్.వి.శంకర్, డాక్టర్. బూర్ల వెంకటేశ్వర్లు, డాక్టర్. బూర్ల చంద్ర శేఖర్, డాక్టర్. నందిగామ నిర్మల, డాక్టర్.ఎన్.మదుల, డాక్టర్.వెల్దండి శ్రీధర్, డాక్టర్. అట్టెం దత్తయ్య, విప్లవ్ కుమార్ తదితరులు వివిధ అంశాలపై పత్ర సమర్పణ చేశారు. సదస్సు సంచాలకులు డాక్టర్ కోయి కోటేశ్వర రావు, డాక్టర్ నీరజ సమన్వయంలో సాగిన ముగింపు సమావేశంలో అధ్యక్షులుగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్.విప్లవ్ దత్ శుక్లా, ఆత్మీయ అతిథిగా డాక్టర్.యాదయ్య, డాక్టర్.రత్న ప్రభాకర్ పాల్గొన్నారు. అత్యంత ఆవశ్యకమైన అంశంపై సిటీ కళాశాల నిర్వహించిన ఈ సదస్సు చాలా ప్రయోజనవంతంగా, పరిశోధనాత్మకంగా సాగిందని వివిధ విశ్వవిద్యాలయాల, కళాశాలల ఆచార్యులు ప్రశంసించారు. సదస్సు అంశాలపై క్విజ్ పోటీ నిర్వహించి విద్యార్థులకు నగదు బహుమతి అందించారు. ఈ సందర్భంగా సదస్సు నిర్వాహకులకు సేవలందించిన పౌరసేవల సిబ్బందిని సన్మానించారు.

లెబరీ పక్కన మొబైల్ బయో టాయిలెట్ ఏర్పాటు

Date: 11/03/2023, Edition: HYDERABAD, Page: 1
Source : https://epaper.navatelangana.com/

**PROCEEDINGS OF THE COMMISSIONER OF COLLEGIATE EDUCATION**
**TELANGANA :: HYDERABAD**
**PRESENT: SRI. NAVIN MITTAL, IAS.**

Sub: Collegiate Education- Government City College (A), Nayapul- Department of Telugu- Two Day International Seminar on Telugu Sahityam-Paryavarana Chaitanyam on 09.03.2023 & 10.03.2023- Paper presentation by the faculty members from various GDCs at Two Day International Seminar organized by Government City College (A), Nayapul from 09.03.2023 to 10.03.2023- Permission accorded- ONDUTY- Orders- Issued- Reg.

Ref: File No.CITY-ESTT/65/2023-O/o PRINICPAL-GDC-CITY-CE, dated: 06.03.2023.

In pursuance of the circumstances reported in the reference read above, the Principal, Government City College (A), Nayapul has requested the Commissioner of Collegiate Education, Telangana to accord permission to the faculty members from various GDCs to attend and to present papers at Two Day International Seminar on Telugu Sahityam-Paryavarana Chaitanyam organized by Department of Telugu on 09.03.2023 & 10.03.2023.

In this regard, the Commissioner of Collegiate Education, Telangana hereby accords permission to the faculty members from various GDCs (as per Annexure) to attend and to present the papers at Two Day International Seminar at Government City College (A), Nayapul from 09.03.2023 to 10.03.2023.

In this regard, the Principals of concerned GDCs are instructed to relieve the faculty members to attend the above Seminar and their absence (as per Annexure) in the respective colleges on the above mentioned dates shall be treated as ON DUTY and they are not eligible to claim TA/DA from the respective colleges.

(Orders of the CCE have been obtained in the Note File)

Signed by D Thiruvengala Chary
Date: 08-03-2023 11:19:41
Reason: Approved

for Commissioner of Collegiate Education

To
The Principals of concerned GDCs.

**Annexure**

| Sl. No | Name of the college | Name of the faculty | Designation | Title of the paper to be presented |
|---|---|---|---|---|
| 1 | GDC Hayatnagar | Dr.Rakesh Bhavani | Asst.Professor of Telugu | Akupacchani Poddupodupu-Paryavarana Chaitanyam |
| 2 | GDC Husnabad | B.Venkateswarlu | Asst.Professor of Telugu | Vartamana Kavitwam-Mattitatwam |
| 3 | GDC Kamareddy | Dr.V.Shankar | Associate Professor of Telugu | Varmana Kavitwamlo Vana Samrakshana |
| 4 | GDC Kodad | Dr.N.Nirmala | Asst.Professor of Telugu | Suram Srinivasulu Sthavara Jangamam-Paryavarana Spruha |
| 5 | GDC Kukatpally | Dr.M.Ramesh | Assoc.Professor of Telugu | Gorati Venkanna Patalu-Paryavaranam |
| 6 | GDC Metpally | Dr. B.Chandrasekhar | Asst.Professor of Telugu | Prapanheekarana Vyatireka Kavitwam-Paryavarana Spruha |
| 7 | GDC Ramannapet | Dr.B.Yadaiah | Associate Professor of Telugu | Adhunika Kavitwam-Vruksha Samrakshana |
| 8 | GDC Vidyanagar | Dr.J.Bharathi | Asst.Professor of Telugu | Chigurumalla Srinivas Shatakalu-Paryavarana Chaitanyam |
| 9 | GDCA Khammam | Dr.R.Sita Ramarao | Associate Professor of Telugu | Prajavaggeya Sahityam-Paryavarana Chaitanyam |
| 10 | GDCA Khammam | Dr.M.Venkata Ramana | Lecturer in Telugu | Karona nepathya Kavitwam-Paryavarana Soyi |
| 11 | GDCA Mahabubnagar | B.Satish | Asst.Professor of English | Prapancheekarana Sahityam-Paryavarana Spruha |
| 12 | GDCA Nalgonda | Dr.T.Krishnaiah | Asst.Professor of Telugu | Karona Patalu-Paryavaranam |
| 13 | GDCW Gajwel | Dr.V.Sridhar | Asst.Professor of Telugu | Samakaleena Telangana Kathalu-Paryavaranam |

| Sl. No | Name of the college | Name of the faculty | Designation | Title of the paper to be presented |
|---|---|---|---|---|
| 14 | GDCW Karimnagar | Dr.M.Sampath Kumar Reddy | Asst.Professor of Telugu | Palle Bhasha-Paryavarana Prateekatmakata |
| 15 | GDCWA Begumpet | Dr.N.Mrudula | Asst.Professor of Telugu | Sankruta Kavyalu-Paryavaranam |

**A.Vani Prasad, IAS,**
**Director General &**
**Principal Secretary to Government**
**Government of Telangana**

EPTRI
ENVIRONMENT
PROTECTION
TRAINING & RESEARCH
INSTITUTE

**W.O.**: EPTRI/EIACP/GCC/International Seminar/2022-23/ 288 / 07.01.2023

To
The Principal
Government City College (A)
Nayapul Hyderabad,
Telangana – 500 066

Dear

**Sub:** EPTRI – Conducting a 2-day International Seminar on "Consciousness of Environmental Protection in Telugu Literature –" on 9th & 10th March, 2023 – Work Order-Issued- Regarding.

**Ref:** Your Letter communicated through email on 04.01.2023 to EPTRI.

******

The proposal communicated by Govt. City College (GCC) vide reference cited above regarding taking up of various sessions under the theme of LiFE (Lifestyle for the Environment) for making the youth and students understand the need to protect and preserve the environment is considered. As requested an amount of Rs 2.23 lakh (inclusive of all taxes) for the seminar is sanctioned.

The proposed sessions and the publications in Telugu and English as communicated may be carried out. EPTRI and EIACP name and logo may be displayed in all activities organized and publications by GCC.

GCC shall share complete bank account details *viz*., Bank name, Account No., IFSC code, Branch code and name, etc. shall be given along with invoice to enable EPTRI for payments to Govt. City College, Nayapul, Hyderabad.

*Terms & Conditions*

I. 60 % shall be released towards mobilization amount and the balance 40% shall be released after submission of publication book, photographs, press clippings along with invoice by GCC. No interim payments shall be made.
II. Invoice for the release of payment shall be raised in the name of EPTRI, Hyderabad.
III. The Govt. City College shall submit the expenditure statement with supporting documents/bills for the expenditure incurred
IV. The Govt. City College shall ensure the reasonability of the rates for expenditure. The expenditure should not exceed beyond the sanctioned cost. No claim of any reason shall be admissible in this regard.
V. If TDS exemption certificate is available, a copy of the same may be submitted to EPTRI.
VI. PAN Number and GST Registration Number should be explicitly mentioned in invoice.

A letter of acceptance may be communicated to EPTRI.

Yours faithfully

A. Vani Prasad

**Director General**

91/4, Gachibowli, Hyderabad – 500 032. Telangana, India. TEL: +91 40 67567500, 67567532
Fax : +91-40- 67567535 E-mail: dgeptri@gmail.com, eptrihrd@gmail.com

www.eptri.com